RNI NO : TELTEL/2023/88524

మెదక్ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 301
శనివారం, అక్టోబర్ 17, 2026 , పేజీలు - 4 వెల : 2/-

బ్రతుకు..!

ఎవరైనా నిన్ను చూసి
నీలా ఉండాలి అనుకునేలా
బతకాలి కానీ..
నీలా మాత్రం ఉండకూడదు
అనుకునేలా బతకకూడదు...!!

జహీరాబాద్‌లో హ్యుందాయ్ ఆర్ అండ్ డీ కేంద్రం

4,276 మందికి ఉద్యోగాలు

- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్



హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండంటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

హైదరాబాద్‌లో అర్ధరాత్రి నాకాబంది..

అదుపులో 48 మంది



హైదరాబాద్, అక్టోబర్16: నగరంలో గత అర్ధ రాత్రి 'ఆపరేషన్ కవచ్' పేరిట పోలీసులు ప్రత్యేక నాకాబంది నిర్వహించినట్లు పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ శుక్రవారం హైదరాబాద్‌లో తెలిపారు. దాదాపు 100కుపైగా బృందాలతో ప్రత్యేక నాకాబంది నిర్వహించామని చెప్పారు. 3 వేల మంది పోలీసులతో విస్తృత తనిఖీలు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో 725 వాహనాలు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. అలాగే 48 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ ఆపరేషన్ కవచ్‌లో 5 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశామని తెలిపారు. ఇక ఈ తనిఖీల్లో ఓ ఆయుధం స్వాధీనం చేసుకోగా.. రెండు గంజాయి కేసులు నమోదు చేశామని చెప్పారు. అయితే ఈ తనిఖీల్లో అత్యధికంగా గోల్కొండ జోన్‌లో సరైన పత్రాలు లేని 213 వాహనాలు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. జూబ్లీహిల్స్ జోన్‌లో 18 వాహనాలు డిటైన్.. 8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.నంబర్ ప్లేట్లు తారుమారు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వాహనదారులను హెచ్చరించారు. నంబర్ ప్లేట్లను స్పష్టంగా ఉంచుకోవాలంటూ వాహన దారులకు నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.

ఇది కాంగ్రెస్ చేతగానితనం వల్ల వచ్చిన కరవు.

1,000 టీఎంసీల నీళ్లను వృథాగా దిగువకు వదిలారు



హైదరాబాద్:తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న నీటి ఎద్దడికి ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కనిపిస్తున్నది కాలం తెచ్చిన కరవు కాదని, కాంగ్రెస్ సర్కారు తెచ్చిన 'చేతకాని కరవు' అని విమర్శించారు. పంపులు ఆన్ చేయకుండా, రిజర్వాయర్లను నింపకుండా నీటిని వృథాగా దిగువకు వదిలేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటివరకు 750 టీఎంసీలకు పైగా గోదావరి నీటిని, 250 టీఎం సీల కృష్ణా జలాలను సముద్రంలోకి, దిగువ ప్రాంతాలకు వదిలేశారని కేటీఆర్ పేర్కొన్నారు. కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా నిర్వహించి వినియోగించుకుని ఉంటే గోదావరి పరివాహక ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువులు నిండేవని అన్నారు. కానీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కృష్ణా జలాలను వినియోగించుకునేందుకు వీలున్న పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల పంపులను ఆన్ చేయకుండా నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ప్రాజెక్టుల ద్వారా నీటిని ఎత్తిపోసి నిల్వ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.

సింగరేణి కార్మికులు చనిపోతే

పట్టించుకోని కేసీఆర్



జగిత్యాల, అక్టోబర్16:
సింగరేణి సంస్థపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య వాడివేడిగా మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విరుచుకుపడ్డారు. శుక్రవారం జగిత్యాలలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికులు చనిపోతే కేసీఆర్‌పట్టించుకోలేదని విమర్శించారు. మీ ప్రభుత్వ హయాంలో ఒక్క సింగరేణిగనినిఅయినాపరిశీలించారా? అంటూ ఆ పార్టీ అగ్రనేతలు కేసీఆర్, సింగరేణికేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణికి గడ్డం పెంచుకుని వస్తే లాభం ఏమిటీ అని కేటీఆర్‌ను ఆయన నిలదీశారు.కేసీఆర్‌ను జగిత్యాల మాజీ ఎమ్మెల్యే టి. జీవన్ రెడ్డి తిట్టినట్లు ఎవరూ తిట్టలేదన్నారు.సింగరేణి అవినీతి జరిగిందని గతంలో జీవన్ రెడ్డి ఆరోపించ లేదా? అని గుర్తు చేశారు.

రాహుల్ గాంధీ దాదాగిరి చేస్తున్నారా?

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం


- కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపణ
- పది నెలల్లో మోదీ సర్కార్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ
- 2029 వరకు మోదీ ప్రధానిగా ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారని వ్యాఖ్య



హైదరాబాద్:కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలను ఆయన "తాటాకు చప్పుళ్లు"గా అభివర్ణించారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, దేశంలో అరాచకాన్ని సృష్టించి ప్రభుత్వాన్ని కూలదోయాలని విపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుంది" అంటూ కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, ఇది ప్రజాతీర్పును అవమానించడమేనని పేర్కొన్నారు."ప్రధానిగా నరేంద్ర మోదీ 2029 వరకు కొనసాగాలని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. అయితే, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో ప్రభుత్వాలను మార్చినట్లుగా ఇక్కడ కూడా చేయాలని ప్రతిపక్షాలు దింపుడుకల్లం ఆశలతో ఉన్నాయి. వారి ఆశలు ఎప్పటికీ నెరవేరవు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు.ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ, ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం స్థిరంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ పనితీరును చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసే తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడదని, తమ ప్రభుత్వం అత్యంత స్థిరంగా ఉందని, పూర్తికాలం కొనసాగుతుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

సానిక సమరానికి టీడీపీ సె..

అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు పక్కా వ్యూహం



అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైన నేపథ్యంలో అధికార తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ఎంపికపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. కూటమి భాగస్వామ్య పక్షాలతో సీట్ల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేసిన టీడీపీ అధిష్ఠానం, ఇప్పుడు గెలుపు గుర్రాలను గుర్తించే పనిలో నిమగ్నమైంది. ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షిస్తూ, సమర్థులైన అభ్యర్థులను బరిలోకి దించేందుకు ముమ్మర కసరత్తు చేస్తున్నారు.ఈ కీలకమైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. కేవలం పార్టీ వద్ద ఉన్న సమాచారంపైనే ఆధారపడకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలను విస్తృతంగా సేకరిస్తున్నారు. అభ్యర్థి వ్యక్తిగత ప్రతిష్ఠ, ప్రజామోదం, నాయకత్వ లక్షణాలు, సేవా నిబద్ధత వంటి అంశాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. ప్రతి మున్సిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీకి సంబంధించి లోతైన విశ్లేషణ జరుపుతూ వడపోత కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహిస్తున్నారు.ఈసారి మేయర్లు, మునిసిపల్ ఛైర్మన్ల ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరగనుండటంతో అభ్యర్థుల ఎంపిక మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో కేవలం పార్టీ కేడర్‌లోనే కాకుండా ప్రజల్లో మంచి పేరున్న, బలమైన అభ్యర్థులకే పట్టం కట్టాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ప్రత్యక్ష అంచనాతో అన్ని కోణాల్లో ఆలోచించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

అయోమయంలో భారత విదేశాంగ అధికారులు

మోదీ కోరుకుంటే నేనే వివరిస్తా



న్యూ ఢిల్లీ : అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభు త్వాన్ని నిలదీశారు. రూబియో ముం బయిలో భారత ప్రభుత్వ అధికా రులతో సమావేశం కానున్న విషయ ంపై విదేశాంగ శాఖ అధికారులకే స్పష్టత లేదని విమర్శించారు. ఆ వ్యవ హారంపై ప్రధాని నరేంద్ర మోదీ వివరణ ఇవ్వాలని అన్నారు. ఒకవేళ మోదీ కోరుకుంటే తానే వివరిస్తానం టూ ఎక్స్‌లో వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అమెరికా రాయబారి సెర్జియో గోర్ ఇటీవల రూబియో పర్యటనకు సంబంధించిన వివరా లను వెల్లడించిన నేపథ్యంలో రాహుల్ పలు వ్యాఖ్యలు చేశారు. వచ్చే వారం ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులతో రూబియో సమావేశమవుతారని, ఆ భేటీలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా పాల్గొంటారని భావిస్తున్నట్లు గోర్ తెలిపారు. దీనిపై స్పందించిన రాహుల్, భారత విదేశాంగ శాఖలోనే ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందంటూ కేంద్రంపై తాజాగా విమర్శలు గుప్పించారు.మార్కో రూబియో తన ఉద్యోగిని ముంబయికి పిలిపించుకున్నారంటూ రాహుల్ తన పోస్టులో పేర్కొన్నారు. విదేశాంగ శాఖలోని అధికారులు ఏం జరుగుతుందో తెలియక అయోమయంలో ఉన్నారని ప్రధాని మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆ విషయం గురించి మోదీ వివరించాల్సి ఉంటుందని, లేదంటే తానే వివరించాల్సి వస్తుందంటూ సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా ఎద్దేవా చేశారు రాహుల్ గాంధీ.అయితే రూబియో పర్యటనపై కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించింది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో రూబియో భేటీ గురించి అమెరికా రాయబారి వివరాలు వెల్లడించడంపై అభ్యంతరం తెలిపింది.

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో

జనసేన ప్రచారం



హైదరాబాద్:
తెలంగాణలో జనసేన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ 'జనసేన గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్ ప్రచార రథాన్ని' ఇవాళ హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ ప్రచారం నిర్వహిస్తారు.ఈ స్థానంలో జనసేన అభ్యర్థిగా గడల శ్రీనివాసరావు బరిలో ఉన్నారు. మణికొండలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రచార ప్రారంభానికి పార్టీ నేతలు, సామాజిక సేవకులు హాజరయ్యారు. అలాగే జనసేనలో చేరిన పలువురు క్రీడాకారులు, యువతకు పవన్ కల్యాణ్ పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. తెలంగాణలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణంపై పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగానే ఇటీవల హైదరాబాద్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో

వడియారంలో అన్నప్రసాద మహోత్సవం





చేగుంట, అక్టోబర్ 16 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం వడియారం గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.

గ్రామ సర్పంచ్ అంకన్నగారి సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ ఉత్సవ సమితి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. అన్నప్రసాద దాతగా సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ వ్యవహరించారు. నిర్వాహకులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, భక్తుల సహకారంతో ప్రతి ఏటా ఉత్సవాలు మరింత వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. విగ్రహ దాత పున్న స్రవంతి మల్లేష్, గ్రామ పెద్దలు, గ్రామ చుట్టు పక్కల కంపెనీ యజ మానుల సహకారంతోనే ఉత్సవాలు విజయ వంతంగా జరుగుతున్నాయని, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరిం చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

మక్కరాజ్‌పేట్ పాఠశాలలో డైనింగ్ హాల్

రెండు గదుల పునర్నిర్మాణానికి శ్రీకారం



చేగుంట అక్టోబర్ 16 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం మక్కరాజ్‌పేట్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కాంప్లెక్స్ స్కూల్) లో సగంలో ఆగిపోయిన డైనింగ్ హాల్ రెండు పాఠశాల గదుల పునర్నిర్మాణానికి సైగల్ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఈ పునర్నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రామలింగారెడ్డి తనయుడు సూలి పేట సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేఖ సురేష్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన సైగల్ ఫౌండేషన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొగులయ్య, సైగల్ ఫౌండేషన్ చైర్మన్ రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, హైస్కూల్ వెంకట్రాంరెడ్డి, స్కూల్ చైర్మన్, స్కూల్ స్టాఫ్ మంజుల

పాండు, నర్సింగరావు, పాలకవర్గ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాజిరెడ్డి చేతుల మీదుగా చిటోజిపల్లిలో సీజన్-4

క్రికెట్ టోర్నమెంట్ ఘన ప్రారంభం



చేగుంట, అక్టోబర్ 16 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం చిటోజిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్ గ్రామస్తుల కోలాహలం మధ్య ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా చేగుంట మండల బీఆర్ఎస్ పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, బి.కొండాపూర్ గ్రామ సర్పంచ్ రంగయ్యగారి రాజిరెడ్డి హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువతలో ఐక్యతను, ఆరోగ్యాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం అవసరమని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు మొగ్గు చూపాలని సూచించారు.

టోర్నమెంట్‌లో పాల్గొంటున్న అన్ని జట్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిష్ రాజు, చేగుంట మహంకాళి ఆలయం ఉపాధ్యక్షుడు గుండ్ల సంపత్ కుమార్, చిటోజిపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీ నరసయ్య, నరేష్, రవి, సంపత్, సాయి, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో దుర్గామాతకు

ప్రత్యేక పూజలు విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ





చేగుంట, అక్టోబర్ 16: మెదక్ టుడే న్యూస్

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేగుంట హనుమాన్ దేవాలయంలో సరస్వతీ దేవి అవతారంలో దర్శనమిస్తున్న దుర్గామాత అమ్మవారికి చేగుంట ఉప సర్పంచ్, మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఆయన విద్యార్థులకు 200 పెన్నులు, 200 పెన్సిళ్లు, 200 నోట్‌బుక్స్, 50 పలకలు, 59 బలపాలను పంపిణీ చేశారు.

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని రఫీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్, డిన్ను, శశి, అయిత దివాకర్, అయిత రఘురాములు, శ్రీరామ్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో

80 మందికి అల్పాహారం పంపిణీ

చేగుంట, అక్టోబర్ 16 మెదక్ టుడే న్యూస్

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 డి సిద్దిపేట రీజియన్ చైర్‌పర్సన్ లయన్ జిల్లా రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని, లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో శుక్రవారం చేగుంట పట్టణంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షాటన చేసేవారికి, పారిశుద్ధ్య కార్మికులకు, చిరు వ్యాపారస్తులకు కలిపి మొత్తం 80 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. సమాజంలోని నిరుపేదలకు, వివిధ వర్గాల ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రజనకు రామచంద్రం, కార్యదర్శి బుర్కా నాగరాజు,



జోన్ చైర్‌పర్సన్ గర్దాస్ మనోహర్ రావు ,డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ఆకుల సుఖేందర్, క్లబ్ సభ్యులు న్యాలపల్లి సతీష్, పులబోయిన రవి, గుండ్ల సంపత్, పులబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

కోరుట్ల సిఐ కే. తిరుపతి



జగిత్యాల జిల్లా :
కోరుట్ల
అక్టోబర్ 16 మెదక్ టుడే న్యూస్

కోరుట్ల నియోజకవర్గం పట్టణంలో పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలి గిస్తే కఠిన చర్యలు తప్పవని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కొమ్ము తిరుపతి హెచ్చరించారు. రాబోయే దసరా పండుగను పురస్కరించుకుని కోరుట్ల పట్టణ పరిధిలోని రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఆయన ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కొమ్ము తిరుపతి మాట్లాడుతూ, పండుగల వేళ పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నేర ప్రవర్తనను వీడి సాధారణ పౌరులుగా జీవించాలని ఆయన సూచించారు. దసరా పండుగ సమయంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఆయన గట్టిగా హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, ఘర్షణలకు దిగితే ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలందరూ పండుగను ప్రశాంతంగా, ఉత్సాహంగా జరుపుకునేందుకు సహకరించాలని, పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై శ్యామ్ రాజ్ తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

భూ తగాదాల పరిష్కారానికి భూ లీసర్వే

. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్,అక్టోబర్,16,మెదక్ టుడే న్యూస్:

భూ తగాదాల పరిష్కారానికి భూమి రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ నగేష్ వివరించారు. శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గంలోనీ నర్సాపూర్ మండలంలోని తుల్జరంపేట, రామచంద్ర పూర్ గ్రామాల్లోని భూ రీసర్వే గ్రామసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ. భూ రికార్డులను ప్రక్షాళన చేసి ఇలాంటి భూ తగాదాలు లేకుండా ఉండేందుకే భూరీసర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. భూ సమస్యల పరిష్కారానికై నిర్వహించే గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభలకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలికి రిసర్వేకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ,నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్ , రెవెన్యూ అధికారులు,సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యకరమైన తల్లి బిడ్డలతో ఆరోగ్య తెలంగాణ

నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం







- చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం
- అంగన్‌వాడీల ద్వారా పోషకాహార స్థాయిల మెరుగుదల
- ప్రైవేట్ ప్రీ-స్కూళ్లకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన సేవలు
- ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్,అక్టోబర్,16,మెదక్ టుడే న్యూస్:

కలెక్టరేట్ కార్యాలయంలో పోషణ్ మాసం ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమసింగ్ వెల్లడి. పిల్లల ఆరోగ్యం, పోషణ, సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవలను నిరంతరం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపా రు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసం -- 2026 ముగింపు కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గణేశ్వర్,అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి, మెదక్ రామయంపేట్ సిడిపిఓల తో కలిసి కలెక్టర్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.

ప్రతి కుటుంబం పోషకాహారంపై అవగాహన పెంపొందించుకోవాలని, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలకు వయస్సు అవసరాలకు అనుగుణంగా సమతుల ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. 9వ జాతీయ పోషణ మాసం --లో భాగంగా నెల రోజుల పాటు పోషణ ప్రాముఖ్యత, పోషణ్ ట్రాకింగ్, జన ఆందోళన్, సమతుల ఆహారం , పోషకాహారం వంటి అంశాలపై గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు, కిషోర బాలికలు , పిల్లలకు అవగాహన కల్పించారని తెలిపారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు , కిషోర బాలికలకు అందించాల్సిన వివిధ రకాల పోషకాహారం గురించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవలు, వివిధ రకాల పోషకాహార పదార్థాల వినియోగం, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ప్రాధాన్యత పై తల్లిదండ్రులకు అవగాహన కల్పి ఉండాలన్నారు. ముఖ్యంగా 3--5 సంవత్సరాల పిల్లల్లో శారీరక, మానసిక, భాషా, మేధో , సృజనాత్మక అభివృద్ధికి అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి వివరించడం జరిగిందన్నారు. అనంతరం 09 వ జాతీయ పోషకాహార మాసంలో ఉత్తమ సేవలం దించిన అధికారులను అంగన్వాడి సిబ్బందిని కలెక్టర్ మెమెంటోలతో సత్కరించా రు. అనంతరం కలెక్టర్ అంగన్వాడి పిల్లలు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను సందర్శించి, వారు తయారు చేసిన ఆహారాన్ని రుచి చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, వైద్య శాఖ అధికారులు,అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



- సైబర్ నేరాలు, డ్రగ్స్ నివారణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలి
- విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి: మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్.

మెదక్,అక్టోబర్,16,మెదక్ టుడే న్యూస్:

పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించే పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలను నిర్వహిస్తోందని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్., తెలిపారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్, డిగ్రీ మరియు ఆపై చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని ఎస్పీ తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో గరిష్ఠంగా 500 పదాలకు మించకుండా వ్యాసం రాయాల్సి ఉంటుందని వెల్ల డించారు. ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు 'సైబర్ నేరాల నివారణలో పోలీసుల మరియు పౌరుల పాత్ర', 'డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర -- విద్యార్థులు డ్రగ్స్‌కు ఎలా దూరంగా ఉండగలరు?' అనే అంశాల్లో ఏదో ఒక అంశాన్ని ఎంచుకోవచ్చని తెలిపారు. డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థులు 'సోషల్ మీడియా దుర్వి నియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర', 'తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడంలో నా పాత్ర' అనే అంశాల్లో ఒకదా నిపై వ్యాసం రాయాలని సూచించా రు. పోటీల్లో పాల్గొన దలచిన విద్యార్థులు ముందుగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసు కుని, ఎంపిక చేసుకున్న అంశంపై కాగితంపై వ్యాసం రాసి, దానిని ఫొటో లేదా పిడిఎఫ్ రూపంలో అప్‌లోడ్ చేసి సమర్పించాలని ఎస్పీ సూచిం చారు. వ్యాసాల సమర్పణకు చివరి తేదీ అక్టోబర్ 28, 2026 అని తెలిపారు. రిజి స్ట్రేషన్ లింక్: విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎస్పీ పిలుపునిచ్చారు. యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడంతో పాటు నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

మెదక్ కలెక్టరేట్‌లో అంబరాన్నంటిన

బతుకమ్మ సంబరాలు



- పూల పండుగతో పులకించిన కలెక్టరేట్ ప్రాంగణం
- బతుకమ్మ, బోనాల పండుగల ఔన్నత్యాన్ని భావితరాలకు చాటాలి: కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్,అక్టోబర్,16,మెదక్ టుడే న్యూస్:

మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళ ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ గౌరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, ఐకేపీ, మెప్మా మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడారు. ఈసందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, పూలను దైవాలుగా కొలుస్తూ ప్రకృతిని ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేకతని అన్నారు. బతుకమ్మ, బోనాల పండుగల విశిష్టతను భావితరాలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. బతుకమ్మల అలంకరణ పోటీలో డీఆర్డీఓ బతుకమ్మకు ప్రథమ స్థానం, జిల్లా సంక్షేమ శాఖ బతుకమ్మకు ద్వితీయ స్థానం లభించాయి. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



మూడు రోజుల వ్యవధిలోనే రెండు కొలువులు

జూనియర్ సివిల్ జడ్జిగా పెద్దపల్లి యువతి హారిక



పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 16:

పట్టుదలతో చదివితే లక్ష్యాలను చేరుకోవచ్చని నిరూపించారు పెద్దపల్లి మండలానికి చెందిన ఇద్దరు యువతులు. ఇటీవల విడుదలైన జూనియర్ సివిల్ జడ్జి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చాటి న్యాయమూర్తులుగా ఎంపికై అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. వీరిలో వేముల హారిక ప్రత్యేకంగా నిలిచారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా ఎంపికైన మూడు రోజుల వ్యవధిలోనే జూనియర్ సివిల్ జడ్జిగా కూడా ఎంపికై మరో విజయాన్ని సొంతం చేసుకున్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

● సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబరాలు.. ఉత్సాహంగా పాల్గొన్న పోలీసు కుటుంబాలు





మెదక్,అక్టోబర్,16,మెదక్ టు
జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు చేసుకున్నారు.తెలంగాణ ప్రకృతి అందాలు, ఆచార సంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పోలీసు కుటుంబ సభ్యుల ఆటపాటలు, సందడితో జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు, పోలీసు కుటుంబాల మధ్య ఆత్మీయత, ఐక్యతను పెంపొందించే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించారు. విధి నిర్వహణలో నిరంతరం నిమగ్నమయ్యే పోలీసు సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ పండుగను జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈవేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పడంతో పాటు పోలీసు కుటుంబాల్లో ఆనందోత్సాహాలను నింపాయి.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, డియస్పి ప్రసన్న కుమార్, సీఐ లు సందీప్ రెడ్డి, జర్జ్, కృష్ణ మూర్తి, శైలందర్, రామ కృష్ణ, మహిళా సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాఘవేంద్ర కాలనీలో ఘనంగా 'ఫుడ్ ఫెస్ట్' హోటల్ ప్రారంభం





● రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

● ఆహార నాణ్యత, పరిశుభ్రతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి: నేతలు

అమీన్‌పూర్, అక్టోబర్ 16:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
బీరంగూడ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ కమాన్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన 'ఫుడ్ ఫెస్ట్' హోటల్‌ను పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు.
హోటల్ వద్దకు చేరుకున్న అతిథులకు హోటల్ యాజమాన్యం, నిర్వాహకులు ఘన స్వాగతం పలికి, శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, తుమ్మల పాండురంగారెడ్డి, నందారం నరసింహ గౌడ్‌లు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల కు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా వ్యాపారాలు సాగాలని సూచించారు. ముఖ్యంగా హోటల్ నిర్వహణ లో పరిశుభ్రత అత్యంత కీలకమని, వినియోగదారుల ఆరోగ్యానికి ప్రాధాన్యతని స్తూ నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని నిర్వాహకులకు సూచించారు. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ, వేగంగా విస్తరిస్తున్న బీరంగూడ పరిసర ప్రాంత ప్రజలకు ఈ హోటల్ ఒక మంచి ఆహార కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. హోటల్ ప్రతిష్ట ఎల్లప్పుడూ నాణ్యత, అందించే సేవలపైనే ఆధారపడి ఉంటుందని, వినియోగదారుల నమ్మకాన్ని నిలబెటుకుంటూ వ్యాపారంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని శుభాకాంక్షలు తెలిపారు.
అమీన్‌పూర్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, స్థానికులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేలా యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నిరంతరం అన్ని ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ కౌన్సిలర్స్ కృష్ణ, బిజిలి రాజు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తలారి రాములు, కొల్లేరు గోపాల్,కొల్లూరు యాదగిరి, దాసు యాదవ్, నల్ల రవీందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్,రాఘవేంద్ర కాలనీ ప్రెసిడెంట్ మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ గోపి, లక్ష్మీకాంత్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖ నాయకులు, కాలనీవాసులు, హోటల్ భాగస్వాములు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా మహా అన్నదానం



● ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



అమీన్‌పూర్, అక్టోబర్ 16:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని భ్రమరాంబిక కాలనీ, నరేందర్ నగర్ కాలనీలలో జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా కాలనీ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి విచ్చేశారు.తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, కాలనీవాసులతో కలిసి భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని స్వయంగా వడ్డించారు.లిఈ సందర్భంగా తుమ్మల పాండురం గారెడ్డి మాట్లాడుతూ---లిదసరా శరన్నవరాత్రులు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. కాలనీ ప్రజలంతా కులమతాలకు అతీతంగా, ఐకమత్యంతో కలిసి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం. ఆ జగన్మాత ఆశీస్సులతో నియోజకవర్గ, మున్సిపాలిటీ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. మానవ సేవే మాధవ సేవగా భావించి భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదం."కాలనీ అభివృద్ధికి, స్థానిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.
ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో కాలనీవాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.
ఈ కార్య క్రమ ంలో మాజీ కౌన్సిలర్స్ కృష్ణ , బిజిలి రాజు, తలారి రాములు, కొల్లూరు గోపాల్, కొల్లూరి యాదగిరి,కాలనీ సంక్షేమ సంఘం ప్రతి నిధులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

గడ్డన్నారం పోచమ్మ బస్తీలో ఘనంగా అన్నదానం





● శరన్నవరాత్రి ఉత్సవాల్లో 1,500 మందికి అన్నప్రసాద వితరణ



బిల్‌సుఖ్‌నగర్,అక్టోబర్,16, (మెదక్ టుడే న్యూస్)
గడ్డన్నారం పోచమ్మ బస్తీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అరిగే ఐలేష్ కురుమ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 26వ సంవత్సరం ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 1,500 మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కోదండరాం, చీకోటి ప్రవీణ్, కొత్త రఘు గౌడ్ హాజరయ్యారు.హిందూ సంప్రదాయాలను పరిరక్షిస్తూ ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు కొనియాడారు.ఈకార్యక్రమంలో ఎలిమినేటి ప్రవీణ్ గౌడ్, ఎలిమినేటి మధు గౌడ్, సామకురు శివ గౌడ్, మాదారం శ్రీధర్ గౌడ్, రాచకొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో వైభవంగా సరస్వతీ దేవి అలంకరణ పూజలు





● పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు, చిన్నారులు
● 3 వేల మందికి మహా అన్నదానం
● మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి సహకారానికి మహిళల కృతజ్ఞతలు

అమీన్‌పూర్, అక్టోబర్ 16:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ గ్రామం పెద్ద చెరువు ప్రాంగణంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శ్రీ దుర్గాదేవి అమ్మవారు జ్ఞానప్రదాత అయిన శ్రీ సరస్వతీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున తరలివచ్చి సరస్వతి మాతకు విశేష పూజలు, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన మహా అన్నదానంలో సుమారు 3,000 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.చుట్టుపక్కల ఎక్కడా లేని విధంగా ఇంతటి ఘనమైన ఏర్పాట్లతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి గారికి, వారి కుటుంబ సభ్యులకు స్థానిక మహిళలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భక్తులకు తాగునీరు, దర్శనం, ప్రసాద వితరణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా శ్రమిస్తున్న కమిటీ సభ్యులు, వాలంటీర్ల సేవలను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్లేగు వ్యాధిలో అసలు ఎన్ని రకాలు ఉన్నాయి ఈ వ్యాధి ఎలా వస్తుంది



అప్పట్లో.. అంటే.. 14వ శతాబ్దంలో ఐరోపాలో కోట్లాది మంది ప్రాణాలను బలిగొన్న ప్లేగు వ్యాధి ఇప్పటికీ పూర్తిగా అంతరించిపోలేదు. అయితే, ప్రస్తుతం ఈ వ్యాధిని యాంటీబయాటిక్ మందులతో సమర్థవంతంగా నయం చేసే అవకాశం ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం, 1990వ దశకం నుంచి ప్లేగు బారిన పడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్రికా దేశాలకు చెందినవారే. ముఖ్యంగా కాంగో, మడగాస్కర్‌లో కేసులు అధికంగా నమోదయ్యాయి. అమెరికాలోనూ ఏటా సగటున ఏడుగురికి ఈ వ్యాధి సోకుతున్నట్లు అంచనా. అక్కడ గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువ కేసులు కనిపిస్తున్నాయి.
సైబీరియా ఘటనతో మళ్లీ తెరపైకి..
ఇటీవల సైబీరియాలోని ప్లేగు పరిశోధనా సంస్థలో పనిచేసే ఓ ఉద్యోగిని న్యుమోనియాతో మరణించడం రష్యాలో ఆందోళనకు దారి తీసింది. ఆమెకు న్యుమోనిక్ ప్లేగు సోకి మరణించినట్లు కొన్ని వార్తలు వచ్చినప్పటికీ, రష్యా అధికారులు నిర్వహించిన పరీక్షల్లో ప్లేగుకు సంబంధించిన ఆధారాలు లభించలేదని ప్రకటించారు. అయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా పరిశోధనా సంస్థను తాత్కాలికంగా నిర్బంధించారు. సైబీరియా ప్రాంతంలో వేల సంవత్సరాలుగా ప్లేగు వ్యాధి ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. ఎలుకలు, ఇతర చిన్న క్షీరదాల్లో ఈ బ్యాక్టీరియా సహజంగా వ్యాప్తి చెందుతుంది. వ్యాధి సోకిన జంతువులపై ఉండే ఈగలు మనుషులను కుట్టడం ద్వారా సంక్రమణ జరుగుతుంది.
ఈ బ్యాక్టీరియానే కారణం..
యెర్సీనియా పెస్టిస్ అనే బ్యాక్టీరియా వల్ల ప్లేగు వ్యాధి వస్తుంది. ఇందులో ప్రధానంగా మూడు రకాలున్నాయి. అత్యంత సాధారణమైన బ్యూబోనిక్ ప్లేగు కారణంగా చంకలు, మెడ, తొడల మధ్య ఉండే శోషరస గ్రంథులు వాపునకు గురై తీవ్ర నొప్పి కలుగుతుంది. అకస్మాత్తుగా అధిక జ్వరం, చలి, తలనొప్పి, పొత్తికడుపు, చేతులు, కాళ్లలో నొప్పులు కూడా కనిపిస్తాయి. న్యుమోనిక్ ప్లేగు ఊపిరితిత్తులకు సోకుతుంది. సెప్టిసీమిక్ ప్లేగు రక్తప్రవాహంలోకి బ్యాక్టీరియా చేరడం వల్ల వస్తుంది. ఈ రెండు రకాల వ్యాధులకు సకాలంలో చికిత్స అందకపోతే ప్రాణాపాయం కలుగుతుంది. బ్యూబోనిక్ ప్లేగుకు చికిత్స చేయకపోతే అది ఇతర తీవ్రమైన రూపాల్లోకి మారే ప్రమాదం ఉంది.
ఎలా వ్యాపిస్తుంది..
వ్యాధి సోకిన జంతువుల ఈగలు కుట్టడం మాత్రమే కాకుండా, వాటి శరీర ద్రవాలతో ప్రత్యక్షంగా సంబంధం ఏర్పడినా ప్లేగు సంక్రమిస్తుంది. అందువల్ల అనారోగ్యంతో ఉన్న లేదా చనిపోయిన జంతువులను తాకేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. న్యుమోనిక్ ప్లేగు సోకిన వ్యక్తి దగ్గినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా ఇతరులకు వ్యాధి వ్యాపించే అవకాశం ఉన్నప్పటికీ, సాధారణంగా దగ్గరి ముఖాముఖి సంబంధం అవసరం. వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి యాంటీబయాటిక్స్ వాడితే నయం చేయవచ్చు. ఆలస్యం చేస్తే ప్రాణాంతకంగా మారుతుంది. అమెరికాలో ప్రస్తుతం ప్లేగు టీకా అందుబాటులో లేదు.

ప్లేగు భయంతో రూ.300 కిట్ విక్రయాలు వైద్య నిపుణుల హెచ్చరిక..

జరష్యాలోని ఇర్కుట్స్క్ ప్రాంతంలో ప్లేగు వ్యాధి పరిశోధనా సంస్థలో పనిచేస్తున్న ఓ మహిళ ఈ వ్యాధితో మరణించినట్లు వచ్చిన వార్తలు ఉత్తర అమెరికాలో ఆన్‌లైన్ చర్చకు దారితీశాయి. ఈ వ్యాధికి చికిత్సలు ఏమిటి? ముందస్తుగా ఎలాంటి మందులు అందుబాటులో ఉంచుకోవాలి? అనే అంశాలపై ఆసక్తి పెరిగింది. అయితే, సదరు మహిళ ప్లేగు వ్యాధితో మరణించినట్లు రష్యా అధికారికంగా ధ్రువీకరించలేదు. ఆమెతో సంబంధం ఉన్న వ్యక్తులందరినీ గుర్తించి పరిశీలించిన తర్వాత ఎలాంటి ఆరోగ్య సమస్యలు గుర్తించలేదని స్థానిక ప్రాంత గవర్నర్ వెల్లడించారు. మరోవైపు, సామాజిక మాధ్యమాల్లో కొందరు ఇన్‌ఫ్లుయెన్సర్లు, అత్యవసర పరిస్థితుల కోసం ముందుగానే సిద్ధమయ్యే వ్యక్తులు సుమారు 300 డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.25 వేలకుపైగా) విలువైన ఓ మెడికల్ కిట్‌ను కొనుగోలు చేయాలని ప్రచారం చేస్తున్నారు.
సామాజిక మాధ్యమాల్లో ప్రచారం..
ఈ కిట్‌తో అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రి అత్యవసర విభాగానికి వెళ్లాల్సిన అవసరాన్ని నివారించవచ్చని వారు పేర్కొంటున్నారు. అందరూ ఆందోళనతో పరుగులు తీసే వరకు వేచి ఉండకండి. అవసరం రాకముందే సిద్ధంగా ఉండండి.. అనే సందేశంతో ఫేస్‌బుక్‌లో ప్రచారం చేసిన ఓ వీడియోకు 1.61 లక్షలకు పైగా వీక్షణలు వచ్చాయి. ఈ పోస్టుల్లో రష్యా, ప్లేగు అనే హ్యాష్‌ట్యాగ్‌లను ఉపయోగించారు. ఈ ప్రచార పోస్టుల్లో వ్యక్తిగత డిస్కౌంట్ కోడ్‌లను కూడా జతచేశారు. అంటే, వాటి ద్వారా ఎవరైనా కిట్ కొనుగోలు చేస్తే ప్రచారం చేసిన వ్యక్తులకు ఆర్థిక ప్రయోజనం లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ వీడియోల్లో ఎక్కువగా ప్రచారం పొందిన ది వెల్‌నెస్ కంపెనీ బ్రాండ్‌పై గూగుల్ ట్రెండ్స్ గణాంకాల ప్రకారం ఆన్‌లైన్ శోధనలు కూడా పెరిగాయి. అమెరికాకు చెందిన కార్డియాల జిస్ట్ పీటర్ మెక్‌కలా ఈ కంపెనీకి ప్రధాన ప్రచారకర్తగా ఉన్నారు. గతంలో ఆయన కోవిడ్-19కు సంబంధించిన కుట్ర సిద్ధాంతాలు, వైద్యపరమైన తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేశారు. వాటిలో కొన్ని వాదనలను ఏఎఫ్‌పీ వార్తా సంస్థ వాస్తవ నిర్ధారణలో తప్పుగా తేల్చింది. ఈ మెడికల్ కిట్‌ల గురించి అడిగిన ప్రశ్నలకు కంపెనీ వెంటనే స్పందించలేదు.

కేటీఆర్‌కు కళానిధి మారన్ దంపతుల ఆహ్వానం

కావ్య మారన్ వివాహ రిసెప్షన్‌కు రావాలని పిలుపు



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన సతీమణి శైలిమను సన్ గ్రూప్ చైర్మన్ కళానిధి మారన్ దంపతులు కలిశారు. హైదరాబాద్‌లోని కేటీఆర్ నివాసానికి వచ్చిన కళానిధి మారన్, ఆయన సతీమణి.. తమ కుమార్తె కావ్య మారన్ వివాహ రిసెప్షన్‌కు హాజరు కావాలని ఆహ్వానించారు. నవంబర్ 21న చెన్నైలో జరగనున్న కావ్య మారన్--అనిరుధ్ రవిచందర్ వివాహ రిసెప్షన్‌కు రావాలని కేటీఆర్, శైలిమ దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ నూతన వధూవరులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

ఎతుబార్‌పల్లిలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు..

మొయినాబాద్, అక్టోబర్ 16: రంగురంగుల పూల బతుకమ్మలు.. కళాకారుల జానపద గీతాలు.. మహిళలు, పురుషుల ఉత్సాహభరిత నృత్యాలతో రంగారెడ్డి జిల్లా మొయినాబా ద్ మండలం ఎతుబార్‌పల్లి గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం రాత్రి గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చింతకింది ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ ప్రారంభించారు. .

ఇది కాంగ్రెస్ చేతగానితనం వల్ల వచ్చిన కరవు



హైదరాబాద్ : 1,000 టీఎంసీల నీళ్లను వృథాగా దిగువకు వదిలారు: కేటీఆర్ తెలంగాణలో నీటి ఎద్దడికి కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణమని కేటీఆర్ ఆరోపణ 1,000 టీఎంసీల గోదావరి, కృష్ణా జలాలు వృథాగా దిగువకు వెళ్లాయని వ్యాఖ్య కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా వినియోగించలేదని విమర్శ పాలమూరు–రంగారెడ్డి, కల్వకు ర్తి పంపులు ఆన్ చేయలేదని ఆరోపణ ఎల్‌నినో హెచ్చరికలున్నా ముందస్తు ప్రణాళికలు లేవని మండిపాటు పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను ఏపీ తరలించిందని వ్యాఖ్య తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న నీటి ఎద్దడికి ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కనిపిస్తున్నది కాలం తెచ్చిన కరవు కాదని, కాంగ్రెస్ సర్కారు తెచ్చిన 'చేతకాని కరవు' అని విమర్శించారు. పంపులు ఆన్ చేయకుండా, రిజర్వాయర్లను నింపకుండా నీటిని వృథాగా దిగువకు వదిలేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 1,000 టీఎంసీల నీరు వృథా చేశారంటూ.ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటివరకు 750 టీఎంసీలకు పైగా గోదావరి నీటిని, 250 టీఎంసీల కృష్ణా జలాలను సముద్రంలోకి, దిగువ ప్రాంతాలకు వదిలేశారని కేటీఆర్ పేర్కొన్నారు. కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా నిర్వహించి వినియోగించుకుని ఉంటే గోదావరి పరివాహక ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువులు నిండేవని అన్నారు. కానీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.కృష్ణా జలాలను వినియోగించుకునేందుకు వీలున్న పాలమూరు–రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల పంపులను ఆన్ చేయకుండా నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ప్రాజెక్టుల ద్వారా నీటిని ఎత్తిపోసి నిల్వ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.ఎల్‌నినో హెచ్చరికలున్నా ముందస్తు చర్యలు లేవుఎల్‌నినో ప్రభావం ఉండవచ్చని మార్చి నుంచే వాతావరణ నిపుణులు హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించలేదని కేటీఆర్ ఆరోపించారు. నీటి లభ్యతపై ముందుగానే అంచనాలు వేసి, సాగు, తాగునీటి అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిందని అన్నారు.మెడికవర్‌లో తన కుటుంబానికి వాటాలున్నాయని నిరూపించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేసిన నేపథ్యంలో క్రిశాంక్ ఈ వీడియోతో స్పందించారు. సీఎంకు సన్నిహితులంటూ ఆయన ముగ్గురి పేర్లను వెల్లడించారు. డుంపా శిరీష రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, అన్నం శరత్ రెడ్డిలకు మెడికవర్ ఆసుపత్రి, మ్యాక్స్‌బిన్ ఫార్మా, మైండ్‌వాల్ట్ సంస్థల్లో ఉన్న షేర్ల వివరాలను సంఖ్యలతో సహా వెల్లడించారు. ఈ సంబంధాలు స్పష్టంగా కనిపిస్తున్నా ముఖ్యమంత్రి ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు.మెడికవర్ ఆసుపత్రిని రూ.13,200 కోట్లకు విక్రయించారని, ఈ లావాదేవీ ద్వారా నల్లధనాన్ని తెల్లధనంగా మార్చారని క్రిశాంక్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై తక్షణమే సీబీఐతో విచారణ జరిపించాలని, లేదంటే ఆ డబ్బును రాష్ట్రంలోని రైతులకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఇదే అంశంపై ఆరోపణలు చేసినందుకు మన్నె క్రిశాంక్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజా వీడియోతో ఈ వివాదం మరోసారి రాజకీయంగా వేడెక్కింది.మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తరలించుకెళ్లిందని కేటీఆర్ పేర్కొ న్నారు. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సొరంగం ద్వారా కృష్ణా జలా లను వినియోగించుకుందని, కుప్పం ప్రాంతానికి కూడా నీటిని అందించిందని అన్నారు. తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాను కాపాడుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.రాష్ట్రంలో నీటి ఎద్దడి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టుల నిర్వహణ, నీటి నిల్వలు, సాగు, తాగునీటి ప్రభుత్వం తక్షణమే దృష్టి పెట్టాలని కేటీఆర్ వ్యాఖ్యల సారాంశం. అయితే, నీటి విడుదలకు సంబంధించిన గణాంకాలు, ప్రభుత్వ నిర్లక్ష్యంపై చేసిన ఆరోపణలు కేటీఆర్ వెల్లడించినవే.

డిండి ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలి.. లేదంటే పోరాటం తప్పదు: డీకే అరుణ



మహబూబ్‌నగర్, అక్టోబర్ 16: పాలమూరు రైతుల నోట్లో మట్టికొట్టేలా డిండికి పాలమూరు లిఫ్ట్ నీటిని తరలించాలని చూస్తున్నారని ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. (శుక్రవారం) పాలమూరు–రంగారెడ్డి పెండింగ్ ప్రాజెక్ట్‌లపై భారతీయ జనతా పార్టీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు మేలు చేయని సీఎం కూర్చీ రేవంత్ రెడ్డికి ఎందుకని ప్రశ్నించారు. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డిజైన్ మార్పు వల్ల మోసం జరుగుతుందని అన్నారు.10 ఏళ్లు అధికారంలో ఉండి కేసీఆర్.. ఆర్డీఎస్‌కు చేసిందేమీ లేదని విమర్శించారు. పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై, పెండింగ్ ప్రాజెక్టులపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. డిండి ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలని.. లేదంటే జిల్లాలో పెద్దఎత్తున బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఎంపీ డీకే అరుణ హెచ్చరించారు.

సికింద్రాబాద్‌లో కేజేఆర్ గార్డెన్ కూల్చివేత



సికింద్రాబాద్ :సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో దశాబ్దాలుగా వివాదాస్పదంగా ఉన్న కేజేఆర్ గార్డెన్‌ను కంటోన్మెంట్ బోర్డు అధికారులు శుక్రవారం పూర్తిగా నేలమట్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మించి, ఫంక్షన్ హాల్‌గా నిర్వహిస్తున్న ఈ కట్టడంపై అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. న్యాయస్థాన ఆదేశాల మేరకు ఈ కూల్చివేత ప్రక్రియను చేపట్టారు.శుక్రవారం ఉదయం కంటోన్మెంట్ అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ యంత్రాలతో కేజేఆర్ గార్డెన్ వద్దకు చేరుకున్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని కూల్చివేయడం ప్రారంభించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు రక్షణ చర్యలు చేపట్టారు. కొద్ది గంటల వ్యవధిలోనే ఆ నిర్మాణాన్ని అధికారులు పూర్తిగా నేలమట్టం చేశారు.సదరు స్థలంలో అక్రమ నిర్మాణంపై 1996 నుంచి న్యాయస్థానంలో వివాదం కొనసాగుతోంది. కేజేఆర్ గార్డెన్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ఫంక్షన్ హాల్‌ను నిర్మించి, వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తోందని కంటోన్మెంట్ బోర్డు గతంలోనే స్పష్టం చేసింది. దీనిపై సుదీర్ఘకాలం పాటు సాగిన న్యాయపోరాటంలో ఇటీవలే న్యాయస్థానం కంటోన్మెంట్ బోర్డుకు అనుకూలంగా తీర్పు వెలువరించింది.కోర్టు ఆదేశాల మేరకు కంటోన్మెంట్ అధికారులు ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో దాదాపు రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న వివాదానికి తెరపడినట్లయింది. అధికారులు ఈ చర్యతో కంటోన్మెంట్ ప్రాంతంలోని ఇతర అక్రమ నిర్మాణదారులకు గట్టి హెచ్చరికలు జారీ చేసినట్లయింది.

తూర్పు'లో ఆరని చిచ్చు పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఎమ్మెల్యే కొండా సురేఖ

వరంగల్: వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొండా సురేఖ పార్టీ, అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండటం హాట్‌టాపిక్‌గా మారింది. కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణాన్ని గురువారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డితో పాటు ఉమ్మడి జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు పరిశీలించారు.

ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆ స్పత్రిలో దసరా నుంచి ఓపీ సేవలు అందుబాటులోకి తీసుకరావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆస్పత్రి సందర్శనలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనగా, సొంత నియోజకవర్గ కార్యక్రమానికి కొండా సురేఖ దూరంగా ఉండటం కార్యకర్తల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రొటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే సురేఖకు ఆహ్వానం లేకుండా మంత్రుల కార్యక్రమాన్ని నిర్వహించరని, అయితే సురేఖకు ఆహ్వానం ఉన్నప్పటికీ మంత్రులతో కలిసి పాల్గొనడం ఇష్టం లేకనే దూరంగా ఉన్నారా.. లేక సురేఖకు ఆహ్వానం ఇవ్వకుండానే ఆస్పత్రి సందర్శనకు మంత్రులు వచ్చారా అనేది హాట్‌టాపిక్‌గా మారింది.ఎమ్మెల్సీ సన్నాహక సమావేశానికి..వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకు ని గురువారం మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఉ మ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.అయితే ఈ కార్యక్రమానికి కూడా సురేఖ దూరంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సరోత్తంరెడ్డి సైతం రెండు రోజుల క్రితమే హనుమకొండలోని సురేఖ ఇంటికి వెళ్లి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ క్రమంలో కీలకమైన ఉమ్మడి జిల్లా సన్నాహక సమావేశానికి సురేఖ దూరంగా ఉండటం ఏమిటనే చర్చ జరుగుతుంది.ఇటీవల సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆందోళనలు నిర్వహించింది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆయూబ్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి దూరంగా ఉన్న సురేఖ, మరుసటి రోజు తన అనుచరులతో కలిసి పోచమ్మమైదాన్ సెంటర్‌లో నిరసన నిర్వహించారు. అటు పార్టీ కార్యక్రమాలు, ఇటు అధికారికంగా మంత్రులు పాల్గొంటున్న కార్యక్రమాలకు సురేఖ దూరంగా ఉండటం కాంగట?స్రలో విభేదాలు సమసిపోలేదనే టాక్ వినబడుతోంది.



రైతులను త్యాగాలు కోరడమా ప్రభుత్వంపై కవిత విమర్శ



హైదరాబాద్ :ఎల్ నినో ప్రభావంపై రేవంత్ ప్రభుత్వం విఫలమైందని కవిత విమర్శ ముందస్తు హెచ్చరికలు ఉన్నా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆరోపణ వ్యవసాయ కూలీలకు రూ.12,000, బీమా అందించాలని డిమాండ్ ఎల్ నినో ప్రభావం, రాష్ట్రంలో రాబోయే నీటి కొరతను ఎదుర్కోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వానికి దూరదృష్టి కొరవడిందని ఆమె ఆరోపించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఎల్ నినో ప్రభావంపై నిపుణులు ఏడాది ప్రారంభంలోనే హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని, సకాలంలో నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని అన్నారు. పొరుగు రాష్ట్రాలు ఇప్పటికే కరవు మండలాలను ప్రకటించి కేంద్రానికి నివేదికలు సమర్పించాయని, కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు రైతులను త్యాగాలు చేయాలని కోరడం దారుణమని ఆమె విమర్శించారు.రాబోయే 10 నెలలు రాష్ట్రం తీవ్ర నీటి కొరతను ఎదుర్కోనుందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి దాదాపు 30 నెలలు గడుస్తున్నా ఇంకా పాత ప్రభుత్వంపై నిందలు వేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12,000 ఇచ్చే పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, కరవు పరిస్థితుల దృష్ట్యా వారికి జీవిత బీమా సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.ఇదే సమయంలో, యాదాద్రి పవర్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కవిత ఆరోపించారు. ఏవైనా ప్రైవేటు కంపెనీలతో ఒప్పందాలు జరిగాయా? అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాజ్యాంగ విలువల గురించి మాట్లాడుతూ, రాష్ట్రంలో మాత్రం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

హైదరాబాద్‌లో ఆపరేషన్ 'కవచ్'.. పోలీసుల విస్తృత తనిఖీలు

హైదరాబాద్, అక్టోబర్ 16:



భాగ్యనగరంలో ఆపరేషన్ 'కవచ్' ఉత్కంఠ రేపుతోంది. పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశాల మేరకు నగరంలో భారీ భద్రతా ఆపరేషన్‌ను చేపట్టారు. హైదరాబాద్ వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రజల భద్రతే ధ్యేయంగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని జోన్ల డీసీపీలు, పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఆపరేషన్ కవచ్ కొనసాగుతోంది. నగరంలోని ప్రతి ప్రధాన కూడలి వద్ద పోలీసు సిబ్బంది భారీగా మోహరించారు. అనుమానాస్పదంగా కనిపిస్తున్న వ్యక్తులను, వాహనాలను తనిఖీలు చేస్తున్నారు.పత్రాలు లేని, సరికాని నంబర్ ప్లేట్లు ఉన్న వందలాది వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొద్ది రోజులుగా నగరంలో చోటుచేసుకున్న వరుస హత్యలు, నేరాల నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. నేరాల కట్టడి, రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఆపరేషన్ కవచ్ చేపట్టారు. ప్రజల భద్రత కోసమే ప్రత్యేకంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

ఓటర్ల తొలగింపుపై ప్రచారం అవాస్తవం: తెలంగాణ సీఈవో



హైదరాబాద్, అక్టోబర్ 16: తెలంగాణలో భారీగా ఓట్లను తొలగించారంటూ జరుగుతున్న ప్రచారంపై సీఈవో సుదర్శన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఓటర్ల తొలగింపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా 73.39 లక్షల మంది ఓటర్ల ఫారాలు అందలేదని.. 2.64 కోట్ల మంది ఓటర్ల ఫారాలు స్వీకరించామని తెలిపారు. ఫారాలు అందిన ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో చేర్చినట్లు చెప్పారు. ఫారాలు అందని వారి పేర్లు ముసాయిదా జాబితాలో లేవన్నారు.బీఎల్‌వో (డీఓ)లు ఇంటింటికీ వెళ్లి ఫారాలను సేకరించారని సీఈవో తెలిపారు. ఓటర్లకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఫారాల సమర్పణకు అవకాశమిచ్చామన్నారు. ఫారాలు అందని వారి కోసం క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రక్రియ చేపట్టామన్నారు. అక్టోబర్ 15, 16 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. కొత్త ఓటర్లు, యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక అవకాశం కల్పించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పిస్తామని స్పష్టం చేశారు. 73.39 లక్షల మందికి అవకాశం ఇవ్వకుండా తొలగించారన్న ప్రచారం అవాస్తవమని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

కల్వకుంట్ల కుటుంబాన్ని గతంలో తిట్టి ఇప్పుడు పొగడ్తలా జీవన్ రెడ్డిపై అడ్లూరి లక్ష్మణ్ ఫైర్

హైదరాబాద్ :బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆగ్రహం పార్టీ మారగానే కల్వకుంట్ల కుటుంబం మంచిదైపోయిందా అని ప్రశ్న ఎండిన ఒక్క పొలమైనా చూపించాలని జీవన్ రెడ్డికి సవాల్ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మారినంత మాత్రాన... ఒకప్పుడు ఆయన తీవ్రంగా విమర్శించిన కల్వకుంట్ల కుటుంబం ఇప్పుడు మంచిదైపోయిందా? అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. ఈరోజు జగిత్యాల అర్బన్ కాలనీలో 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్–స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు జీవన్ రెడ్డి... కేసీఆర్, కేటీఆర్‌తో పాటు కల్వకుంట్ల కుటుంబంపై తీవ్ర విమర్శలు చేశారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని ఆరోపించిన జీవన్ రెడ్డి... ఇప్పుడు పార్టీ మారగానే వారంతా సత్యవంతులుగా కనిపిస్తున్నారా? అని నిలదీశారు.విద్యుత్ సమస్యలపై సాధారణ ఆరోపణలు చేయడం కాదని, నీళ్లు లేక ఎండిపోయిన ఒక్క పొలాన్నయినా చూపించాలని జీవన్ రెడ్డికి సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, జీవన్ రెడ్డిని కేబినెట్‌లోకి తీసుకుం టామని స్వయంగా ముఖ్యమంత్రే ప్రతిపాదించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని చెప్పారు.రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని, ఎల్ నినో ప్రభావంతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు విద్యుత్ సరఫరాను రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికులు చనిపోతే కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. మీ ప్రభుత్వ హయాంలో ఒక్క సింగరేణి గనిని అయినా పరిశీలించారా? అంటూ ఆ పార్టీ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణికి గడ్డం పెంచుకుని వస్తే లాభం ఏమిటీ అని కేటీఆర్‌ను ఆయన నిలదీశారు.కేసీఆర్‌ను జగిత్యాల మాజీ ఎమ్మెల్యే టి. జీవన్ రెడ్డి తిట్టినట్లు ఎవరూ తిట్టలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో లక్ష కోట్ల రూపాయిల అవినీతి జరిగిందని గతంలో జీవన్ రెడ్డి ఆరోపించ లేదా? అని గుర్తు చేశారు.అంతేకాదు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను జీవన్ రెడ్డి దెయ్యం, భూతం అని అభివర్ణించారని వివరించారు. ఇక హోం మంత్రిని కేసీఆర్ గేటు బయటే ఆపేశారని చెప్పారు.



printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..